Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
9-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 87

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఢిల్లీ పీఠంపై కమలదళం



- ఓటమి పాలైన కేజ్రీవాల్, సిసోడియా
- కనాకష్టంగా గట్టెక్కిన సీఎం ఆతిషి
- ముగ్గురు మినహా మంత్రులందరికీ ఓటమే
- వరుసగా మూడోసారీ సున్నా చుట్టిన కాంగ్రెస్
- అయినా ఆప్ కొంప ముంచిన హస్తం పార్టీ
- 14 చోట్ల బీజేపీ మెజారిటీ కంటే ఎక్కువ ఓట్లు
- ఆప్ ఓడింది కూడా సరిగ్గా 14 సీట్ల తేడాతోనే

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి.

2లో




**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజీవ్రాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజీవ్రాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు.



## ఐటీ ఊరటే.. గేమ్ ఛేంజర్

బీజేపీకి ప్రధానంగా లాభించింది అదే

ఆ పార్టీవైపు మొగ్గిన వేతన జీవులు

మధ్యతరగతి, పూర్వాంచల్ ఓటర్ల అండ

2లో



## ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?

తెరపైకి పలువురు పేర్లు రాక

ముందంజలో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ

న్యూఢిల్లీ,: ఢిల్లీ రాష్ట్రం బీజేపీ వశం అయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీని భారతీయ జనతా పార్టీ దక్కించుకున్నది. ఈ గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం వచ్చింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా..



2లో

## ఆమ్ ఆద్మీ.. అమీర్ బన్‌గయే

కేజ్రీవాల్ తీరుతో జనంలో గుస్సా

అందుకే ఆప్ ఘోరంగా ఓటమిపాలు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అరవింద్ కేజీవ్రాల్.. దేశ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనంగా దూసుకుని వచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే చేసిన దీక్షతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించారు. మధ్యతరగతికి ప్రతిబింబంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన.. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి ఆ తర్వాత ఆప్‌ను నెలకొల్పి ఢిల్లీ గద్దెనెక్కారు.

## అన్ని సీట్లూ గెలవాలి: కిషన్‌రెడ్డి

మూడు ఎమ్మెల్సీ స్థానాలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం మూడు (రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్) సీట్లనూ గెలుచుకుని సత్తా చాటాలని బీజేపీ తీర్మానించింది. ఈ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల వ్యూహం, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకోసం వెంటనే రంగంలో దిగాలని నిర్ణయించింది. కేంద్రమంత్రులు, ఎంపీస్థాయి నేతలు మొదలుకుని కిందిస్థాయి కార్యకర్త వరకు పూర్తిగా ఈ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరించి, అనుకున్న ఫలితాలను సాధించాలని

2లో

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం.. క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు

తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని..




## మూడోసారీ 'సున్నా'!

2లో

ఢిల్లీ ఎన్నికల్లో పూర్తిగా చతికిలపడ్డ కాంగ్రెస్ పార్టీ

హామీల వర్షం కురిపించినా లెక్కచేయని ఓటర్లు



## రూ.32,024 కోట్లు వెంటనే ఇవ్వండి: భట్టి విక్రమార్క

ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను ఇస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

వివిధ పథకాలు, గ్రాంట్ల కింద రాష్ట్రానికి ఈ నిధులు రావాల్సి ఉంది

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలకు భట్టి విక్రమార్క వినతిపత్రం

ఏపీ నుంచి రావాల్సిన బకాయిలనూ ఇప్పించాలని విజ్ఞప్తి





# రూ.32,024 కోట్లు వెంటనే ఇవ్వండి: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ , క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ÷నాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి

ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ఆమ్ ఆద్మీ..అమీర్ బన్‌గయే

కామన్ మ్యాన్ ప్రోత్సాహంతో సింహాసనాన్ని అధిష్టించిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాళ్లు కొట్టిన దెబ్బకు తల్లడిల్లుతున్నారు. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ మాజీ సీఎం దారుణ ఓటమిని మూటగట్టుకున్నారు. ఢిల్లీలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ. దేశం నలుమూలల నుంచి వచ్చిన మిడిల్ క్లాస్ జనాల్లో చైతన్యం కూడా ఎక్కువే. అందుకే మార్పుకు శ్రీకారం చుడతారు, తమ జీవితాలు మారుస్తారనే నమ్మకంతో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతుగా నిలిచారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ జాతీయ కన్వీనర్ పూర్తిగా విఫలమయ్యారు. అవినీతిని నిర్మూలిస్తారని అనుకుంటే అదే ఆరోపణలతో పరువు పోగొట్టు కున్నారు. లిక్కర్ స్కామ్‌తో ఏకంగా జైలుకు వెళ్లొచ్చారు. కేజీవ్రాల్‌తో పాటు ఆప్ ముఖ్య నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ కూడా కటకటాల పాలయ్యారు. దీనికి తోడు ఢిల్లీ సీఎం అధికార నివాసానికి సుమారుగా రూ.33 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాగ్ నివేదికలో తేలింది. ఇవన్నీ చూసిన ప్రజలు తట్టుకోలేకపోయారు. మార్పు తీసుకొస్తారని భావిస్తే ఢిల్లీని మరింత అగాథంలోకి కేజీవ్రాల్ నెట్టేశారనే భావన ప్రజల్లో పెరిగిపోయింది. అవినీతిని అంతమొందిస్తాడని భావిస్తే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోవడం, జైలు పాలవడం, గెలుపు కోసం సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇవ్వడం, విశ్వసనీయత కోల్పోవడం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వరుస వివాదాలు, యమునా నది ప్రక్షాళన చేయకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగడం లాంటివన్నీ కేజీవ్రాల్ మీద ప్రజల్లో వ్యతిరేకత పెరిగేలా చేశాయి. దీంతో ఇన్నాళ్లూ ఆప్‌కు సపోర్ట్‌గా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఒక్కసారిగా రివర్స్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపారు. అందుకే ఆ పార్టీ 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. కేజీవ్రాల్‌తో సహా జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలను మధ్యతరగతి ప్రజలు ఓడించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీ జనాభాలో 40 శాతం ఉన్న మిడిల్ క్లాస్ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కేజీవ్రాల్ కోలుకోవడం అసాధ్యమనే కామెంట్స్ వస్తున్నాయి.

# మూడోసారి 'సున్నా'!

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో పూర్వ వైభవాన్ని సాధించాలని ఆశపడ్డ కాంగ్రెస్ పార్టీకి వరుసగా మూడోసారి కూడా భంగపాటే ఎదురైంది. అధికార పీఠాన్ని అధిరోహించే శక్తి లేకున్నా కనీసం తమ అస్థిత్వాన్ని నిలుపుకోవాలన్న ఆశలపై ఢిల్లీ ఓటర్లు పూర్తిగా నీళ్లు చల్లారు. హ్యాట్రిక్ విజయాలతో 1998 నుంచి వరుసగా 15 ఏళ్ల పాటు ఢిల్లీని పరిపాలించిన కాంగ్రెస్ ఆ తర్వాత హ్యాట్రిక్ పరాజయాలు నమోదు చేసింది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. వరుసగా మూడు సార్లు ఓడిపోవడం కాంగ్రెస్ శ్రేణులకు తీవ్ర నిరాశకు గురిచేసింది. గత ఎన్నికల కంటే కొంత మెరుగైన స్థాయిలో ఓట్లు సాధించినప్పటికీ సీట్ల ఖాతా తెరవలేదు. ఢిల్లీలో 2015, 2020 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా నెగ్గని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో కనీసంగా 10 స్థానాలు గెలుచుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగింది. ఇందుకు అనుగుణంగా ఎన్నో హామీలు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచారం నిర్వహించారు. అయితే అధికార ఆమ్ ఆద్మీ పార్టీతో పొత్తు లేకపోవడం దెబ్బకొట్టింది. అడిగినన్ని సీట్లు ఇచ్చేందుకు ఆప్ నిరాకరించడంతో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసింది. ప్రధాన పోటీ బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. 2008లో 48 శాతం ఓట్లతో 43 సీట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. 2015లో కాంగ్రెస్‌కు 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు వచ్చినా ఒక్క సీటు కూడా గెలువలేదు. ఇక ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీ దాదాపు 6.38 శాతం ఓట్లను రాబట్టుకుంది. 70 శాతానికి పైగా అభ్యర్థులు డిపాజిట్లు సైతం కోల్పోయారు. ఆప్‌తో పొత్తుపెట్టుకొని పోటీ చేస్తే కనీసం ఖాతా తెరిచే పరిస్థితి అయినా ఉండేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ఎలాగైనా పాగా వేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లపై అనేక హామీలు గుప్పించింది. ఎన్నికలకు కొన్ని నెలల ముందే ఐదు గ్యారంటీలను ప్రకటించింది. 'ప్యారీ దీదీ యోజన' కింద మహిళలకు నెలకు రూ.2,500, రూ.500లకే ఎల్‌పీజీ సిలిండర్, కుటుంబాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్, పింఛను రూ.2,500 నుంచి రూ.5,000కు పెంపు, నిరుద్యోగ యువతకు ఏడాదిపాటు నెలకు రూ.8,500 ఆర్థిక సహాయం వంటి హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లింది.

# కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?



ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీ పీఠంపై కమలదళం



(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

# ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?



మ్యాజిక్ ఫిగర్ 36 స్థానాలకు మంచి బీజేపీ స్పష్టమైన ఆధిక్యంలో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో బీజేపీ సీఎం అభ్యర్థి ఎవరు.. రేసులో ఎవరు ఉన్నారు అనేది చర్చగా మారింది. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ. బీజేపీ కీలక నేత. ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను గట్టిగా ఢీకొట్టిన లీడర్ గా పేరుంది. న్యూ ఢిల్లీ స్థానం నుంచి అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కేజ్రీవాల్ ను ఓడించారు. 3 వేల 182 ఓట్లతో కేజ్రీవాల్ పై గెలిచారు. ఇతను ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే ఇతను. సీఎం రేసులో ఉన్న మొదటి వ్యక్తి ఇతనే. ఆప్ పార్టీని ఛాలెంజ్ చేసి.. కేజ్రీవాల్ పై పోటీ చేసి మరీ గెలిచి.. ఢిల్లీ సీఎం రేసులో మొదటి స్థానంలో ఉన్నారు పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ. మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీనే రమేష్ బిదూరి. ఇతను కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వాది. మొదటి నుంచి బీజేపీ పార్టీలోనే ఉన్నారు. సంఘ్ పరివార్ తో గట్టి అనుబంధం ఉంది. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. చివరి వరకు గట్టి పోటీ ఇచ్చారు. కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఢిల్లీలోనే పుట్టి పెరిగిన రమేష్ బిదూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల హెడ్ లైన్స్ లో ఉంటుంటారు. ప్రియాంక గాంధీ, ఆతిశీలపై ఈ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి హైలెట్ అయ్యారు. ఢిల్లీ సీఎం రేసులో గట్టిగా వినిపిస్తున్న పేర్లలో రమేశ్ బిదూరి ఒకరు. కాకపోతే ఓడిపోవటం అనేది ఆయన కొద్దిగా మైనస్. అయినా సంఘ్ పరివార్ నుంచి గట్టి మద్దతు అతని ప్లస్ కాబోతున్నది. ఢిల్లీ మాజీ సీఎం సుష్మా స్వరాజ్ కుమార్తెనే బన్సూరి స్వరాజ్. న్యూ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ ఎంపీగా ఉన్నారు. లాయర్ కూడానూ. అధిష్ఠానం దగ్గర మంచి పరిచయాలు ఉన్నాయి. మోదీ, అమిత్ షాతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అంశం. ఢిల్లీ సీఎంగా మహిళను చేయాలి అనుకుంటే మాత్రం పరిశీలించే పేర్లలో బన్సూరి స్వరాజ్ ఒకరు. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో ఒకరు. మాజీ ఎంపీ. రాహుల్ గాంధీని 2019 ఎన్నికల్లో ఓడించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీపై ఓడిపోయారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బాగా పని చేశారనే పేరు ఉంది. మీడియాలో కాకుండా గ్రౌండ్ వర్క్ చేశారని నేతలు చెబుతున్నారు. మోదీకి దగ్గర వ్యక్తి. హైకమాండ్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో స్మృతి ఇరానీ ఒకరు. దుష్యంత్ గౌతమ్ బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. దళిత నాయకుడిగా పేరుంది. ఈ ఎన్నికల్లో కరోల్ బాగ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన దుష్యంత్ కుమార్ గౌతమ్.. ఆప్ అభ్యర్థి విశేష్ రవి చేతిలో ఓడిపోయారు. ఇది ఆయన మైనస్ పాయింట్. ఇదే సమయంలో దళిత నాయకుడిగా.. బీజేపీ పొలిట్ బ్యూరోలో మంచి పట్టున్న నేత. ఇది ప్లస్ అయినా.. ఓడిపోవటం అనేది మైనస్.

# అన్ని సీట్లూ గెలవాలి: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించేలా ప్రచారాన్ని ఉధృతం చేయాలని సూచించింది. శనివారం ఓ స్టార్ హోటల్‌లో తొలుత పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు, ఆ తర్వాత రాష్ట్రపదాధికారులతో జరిగిన కీలక సమావేశాల్లో.. తాజా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కరీంనగర్%-% నిజామాబాద్%-% మెదక్%-% ఆదిలాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, ఇదే నియోజకవర్గం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, నల్లగొండ- ఖమ్మం- వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డిలను రాష్ట్ర నాయకత్వం పరిచయం చేసింది. ఈ సమావేశాలకు అధ్యక్షత వహించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 'రానున్న రోజుల్లో కర్ణాటక, తెలంగాణలో స్వతంత్రంగా అధికారంలోకి వస్తాం. కేరళ, తమిళనాడులో కూడా బీజేపీ బలం పెరిగింది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు, యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల పట్ల వివక్షతో వ్యవహరిస్తోంది'అని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు.. ప్రతిఒక్కరూ చైతన్యంతో ఆలోచించి ప్రజల పక్షాన నిలిచిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు డా.కె.లక్ష్మణ్, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఎం.రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, కాటపల్లి వెంకటరమణారెడ్డి, రామారావు పటేల్, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు ఎన్.రామచంద్రరావు, పొంగులేటి సుధాకరరెడ్డి, పార్టీనేతలు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డా.కాసం వెంకటేశ్వర్లు, డా.ప్రకాశ్‌రెడ్డి, ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం

### అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఇసి వివరణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసిందన్న ప్రచారంతో గందరగోళం నెలకొంది. మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశానికి ఇసి బ్రేక్ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు మీ సేవా ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది నిరంతర పక్రియ అని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇసి బ్రేక్ వేసిందని వార్తలు ప్రచారం జరిగాయి. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమం లోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డుప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి బ్రేక్ వేసినట్లు వస్తున్న వార్తలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. అలాంటిది ఏమీ లేదని.. కొత్త రేషన్ కార్డుల జారీపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది. మీ సేవ ద్వారానే రేషన్ కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ప్రజలు మీ సేవ సెంటర్‌కు వెళ్తే ఆ సర్వీసు అందుబాటులో లేదని చూపిస్తున్నది.

# పంచాయితీ ఎన్నికలకు సిద్ధం కావాలి

### బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి పిలుపు

**రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలు ఎక్కడా ఇబ్బందులకు గురి కావాలని ఆయన పిలుపునిచ్చారు.అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నడుం బిగించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుగ్గరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్బంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడితే, కాంగ్రెస్ సర్కారు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజల ఓట్లతో గెలుపొంది గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పెత్తందారిగా వ్యవహరిస్తున్నారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని తమ వద్దకు వెళ్లిన కార్యకర్తలను గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టించుకోవటం లేదని తెలిపారు. అతనితోపాటు వెళ్లిపోతున్న ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయల నిధులతో తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకుంటుంటే, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాత్రం ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏ అభివృద్ధి పనికి కూడా త్త్టటెడు మట్టి పోయలేదని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని క్యాంప్ కార్యాలయాలు నిర్మించి ఇచ్చారని.. కానీ అది ఇబ్రహీంపట్నంలో ఎందుకు పనికి రాకుండా పోయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్యాంపు కార్యాలయంలో నివాసం ఉన్నానని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించేవాడని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలను కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పోలీసుల అండదండలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. మా కార్యకర్తలను ఎక్కడ కూడా ఇబ్బందుల గురిచేసిన పోలీస్ స్టేషన్ ముందు ధర్నా దిగుతామని ఆయన హెచ్చరించారు. పోలీసు అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల సమాజంలో మెలగాలని అన్నారు. మా కార్యకర్తల దగ్గరికి వస్తే ఊరికించి కొడతామన్నారు.

## రవాణాశాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి

### వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. డీటీసీ శ్రీనివాస్ ఇళ్లల్లో ఏసీబీ దాడులు, అరెస్టు తర్వాత మరో అధికారిపై చర్యలు తీసుకుంది. తాజాగా వరంగల్ డీటీఓ లక్ష్మిపై బదిలీ వేటు వేసింది. హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించింది. ఎంవీఐ శోభన్ బాబును వరంగల్ ఇంఛార్జ్ డీటీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ (డీటీసీ) పుప్పాల శ్రీనివాస్ ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించి ఆదాయానికి మించి ఆస్తులున్నాయని గుర్తించి అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## శంషాబాద్‌లో నాలుగు విమానాల అత్యవసర ల్యాండింగ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో నాలుగు అంతర్జాతీయ విమానాలు ల్యాండింగ్ అయ్యాయి. వాతావరణం అనుకూలించకపోవడంతో వాటిని ఇక్కడే ల్యాండ్ చేశారు. చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో వాతావరణం అనుకూలించకపోవడం కారణంగా అక్కడికి వెళ్లే విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. ఈ క్రమంలో.. సింగపూర్- చెన్నై, చెన్నై-సింగపూర్, లండన్- చెన్నై, ముంబయి-చెన్నై విమానాలను శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో ల్యాండింగ్ చేశారు. ఉదయం 7 గంటల నుండి చెన్నైలో దట్టమైన పొగమంచు కురుస్తోంది. ఈ క్రమంలో చాలా విమానాలను ఇతర ఎయిర్ పోర్టుకు దారి మళ్లించారు అధికారులు. ఈ క్రమంలో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం చెన్నై విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్‌వేస్ కార్గో విమానం ల్యాండింగ్ ప్రయత్నం విఫలం కావడంతో బెంగళూరు ఎయిర్ పోర్టుకు మళ్లించారు. మరోవైపు.. పొగమంచు కారణంగా దృశ్యమానత తక్కువగా ఉందని, రన్‌వేను చూడటం కష్టమవుతుందని చెన్నై విమానాశ్రయ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాలను దారి మళ్లించామని చెబుతున్నారు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి అధికారులు విచారం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ : హరీశ్‌రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

### ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో దిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజ్రీవాల్, సిసోదియా లాంటి నేతలను దిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. దిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే దిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై దిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని దిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో దిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి దిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను దిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

### అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు

### ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

కరీంనగర్,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ):ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.



## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు.

# రిజల్ట్ చూసైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి : రఘునందన్‌రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

## ఎడిటోరియల్



# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

### సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు

### మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ

**రా**జకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్దాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీ్రవాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీ్రవాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీ్రవాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీ్రవాల్‌ను ఓడించాలని మోదీ టా÷–గ్గ÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీ్రవాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷–గ్గ÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీ్రవాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీ్రవాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజీ్రవాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజీ్రవాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజీ్రవాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజీ్రవాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజీ్రవాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజీ్రవాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజీ్రవాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజీ్రవాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజీ్రవాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.



# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

**రా**జకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్దాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరోయిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్దం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు

నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.



## ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

### కేజ్రీవాల్అ వినీతే కొంపముంచిందన్న హజారే

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీ్రవాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీ్రవాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీ్రవాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీ్రవాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీ్రవాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీ్రవాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీ్రవాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు.

## ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

### అప్పడు కూటమి ఏర్పాటు అవసరమేముంది

### ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్ఈమర్ సిఎం ఓమర్ అబ్దుల్లా

### ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం

**దే**శవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.



# బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు





**చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్థానిక బిజెపి నాయకులు విజయోత్సవ ర్యాలీ ని నిర్వహించి, బాణాసంచాలు కాల్చి ఆనందంతో స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలో జు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలే చిరంజీవి, బత్తుల జంగయ్య గౌడ్, పాలకూర జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ దీపిక, మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, చినుకని మల్లేష్ యాదవ్, నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య యాదవ్, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, వనం ధనుంజయ, చికూరి వెంకటేశం, బత్తుల మహేష్ గౌడ్, భాతరాజు ప్రవీణ్, ఊదరి రంగయ్య, అమృతం దశరథ, నల్ల శివప్రసాద్, కొండాపురం దుర్గయ్య, మలిగే రవి, భాజపా నాయకులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుంది: బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చౌటుప్పల్ మండలం, ఎనగంటి తండాలో గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలలను శనివారం సందర్శించి అక్కడ ఉన్నటువంటి స్థితిగతులను, విద్యార్థులకు అందుతున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యా ప్రమాణాలను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, మలిగే మల్లేష్, ఎనగంటి తండా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సికింద్లపూర్ ప్రభుత్వ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే

### విద్యార్థులే గురువులు అయిన వేళా



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 08 : నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని సికింద్లపూర్ ప్రభుత్వ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే ను ఘనంగా జరుపుకున్నారు. శనివారం నాడు విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు పాఠాలు బోధిస్తుంటే తోటి విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. ఎంతో అనుభవం ఉన్నట్టు ఉపాధ్యాయులు గా మారిన విద్యార్థులు పాఠాలు బోధించారు. అనంతరం అందరూ కలిసి ఫోటోలు దిగారు. విద్యార్థులు పాఠాలు బోధిస్తుంటే అసలైన ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఒక్కొక్క విద్యార్థి రియల్ గురువులను ఇమిటేట్ చేస్తూ పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## అభివృద్ధికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు

### రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తాం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంతో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు చీపురు కట్టతో ఊడ్చిపడేసారని కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధికి దేశ ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలు తిప్పి కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, ఏనుగు రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, రామోజీ శ్రీశైలం చారి,గౌర శ్రీనివాస్, గూడపు ఇంద్రసేన, చిత్రం శ్రీనివాస్, శివరాం రెడ్డి, రాంబాబు, జగదీశ్వర్ రాజు, కుంటి భాస్కర్, అంకం గారి శ్రీనివాస్ గౌడ్, లాలా సందీప్, నివేదిత, మహేందర్, బాలమణి, పద్మ, అర్చన, మీనాక్షి, సైదులు, లక్ష్మణ్, అరవింద్, ప్రవీణ్ గౌడ్, శ్రీశైలం యాదవ్, సతీష్ నంద, రవితేజ, మధు తేజ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కబడ్డీ పోటీలలో ఊకొండి ఫస్ట్..సింగారం సెకండ్

### నెరటీ స్వామి ఆధ్వర్యములో క్రీడాకారులకు సన్మానం





మునుగోడు క్రైమ్ మిర్రర్ : మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యువకులకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా మునుగోడు మండలకేంద్రంలోని జిలా పరిషత్ హైస్కూలులో మూడు రోజులుగా నిర్వహించిన పోటీలు శనివారం ముగిశాయి. ఇరువురు జట్లు పోటాపోటీగా తలపడ్డాయి.ఫైనల్ మ్యాచులో మండలంలోని ఊకొ%శీ%డి టీమ్ ప్రథమ బహుమతిని గెలుచుకోగా సింగారం టీమ్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఊకొ%శీ%డి ఎంపీటీసీ పరిధిలోని రెండు గ్రామాల యువకులు చక్కటి క్రీడా స్ఫూర్తితో మొదటి రెండు స్థానాలలో నిలిచారు.ద్వితీయ బహుమతిని గెలుచుకున్న సింగారం గ్రామ టీమ్ సభ్యులను గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైద్రాబాద్ లో కన్స్ట్రక్షన్ , రియలేస్టేట్ వ్యాపారి నెరటోనిగూడెం గ్రామానికి చెందిన నేరటి స్వామి(బాలు) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమోంటోను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.ఈ సందర్భంగా యువతకు చేయుతనిస్తూ ముందడుగు వేస్తున్న నేరటి స్వామినీ గ్రామస్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు, యువకులు,పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చింది గాడిద గుడ్డు

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**క్రైమ్ మిర్రర్,పెగడపెల్లి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని ఆదరించిన ప్రజలు కాంగ్రెస్ చేతిలో గాడిద గుడ్డు పెట్టారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఎద్దేవాచేశారు. కర్ణాటకలో అయిదు గ్యారంటీల పేరుతో తెలంగాణాలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలో ఏడు గ్యారంటీల పేరుతో అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మకుండ ఆచరణకు సాధ్యం కానీ హామీలుగా భావించి తిప్పికొట్టారని అన్నారు. ఇదే ప్రయత్నం ఢిల్లీలో చేస్తే ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మకుండా ఖర్గే, సోనియా, రాహుల్ చేతిలో మరియు కాంగ్రెస్ పార్టీ చేతిలో గాడిద గుడ్డు పెట్టారని అన్నారు.తెలంగాణా ముఖ్యమంత్రి ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతిచోట ఢిల్లీ ప్రజలు రేవంత్ రెడ్డి చేతిలో కూడా గాడిద గుడ్డు పెట్టారని అన్నారు. నూట ఇరవై అయిదు సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వారంటీ, గ్యారంటీ అయిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈదేశానికి చేసిన మోసాన్ని గుర్తించి దేశాన్ని కాపాడగలిగే ఒకే ఒక పార్టీ బిజెపి అని విశ్వశించి బీజేపీకి పట్టం కడుతున్నారని ఇది తెలుసుకోకుండ ఈవీఎంలు ట్యాంపరింగ్ చేశారని ఆరోపిస్తున్నారని అన్నారు. తెలంగాణాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితం పురావృతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు...

## డాక్టరేట్ పొందిన ఫిజికల్ డైరెక్టర్ భావన



**చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** దేవరకొండ మండలం పడమటిపల్లి తండా కు చెందిన అన్నలూరి భావన అరుదైన గౌరవం సొంతం చేసుకుంది. భావన, పాత్లావత్ బుజ్జి గిరిజన బాలికల పాఠశాలలో ప్రథమంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో "హైస్కూలు బాలికల శిక్షణ, ఆటలలో మెరుగు పరచడం" పై డాక్టరేట్ తీసుకున్నారు. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జడ్పీ హై స్కూల్ నందు ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, సీనియర్ ప్రొఫెసర్, డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ ఎల్ బి లక్ష్మీ కాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో ఆమె పీహెచ్ డీ పూర్తి చేశారు. భావన గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని గా అవార్డ్ తీసుకున్నారు. చిన్నతనం నుండి క్రీడలపై మక్కువ గల భావన తాను స్వయంగా పలు జాతీయ క్రీడలలో పాల్గొనటమే కాకుండా, తన 24సంవత్సరాల సర్వీసులో దాదాపు 50 కి పైగా విద్యార్థులను జాతీయ క్రీడలకు, 1000 పైగా విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపి ప్రోత్సహించారు. తన డాక్టరేట్ పూర్తి చేయటం లో సహకరించిన తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు, గురువులకు, పాత్రికేయ మిత్రులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహిళ మెడలో బంగారు గొలుసు చోరీచేసిన వ్యక్తిని పట్టుకుని అతని వద్ద నుండి 20 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఫ్యాషన్ ప్లస్ బండిని స్వాధీనం చేసుకొని నిందితుల్ని రిమాండ్ కు తరలించిన మీర్పేట్ పోలీసులు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు గ్రామానికి చెందిన జల్లి ప్రేమ్ కుమార్ బడంగ్పేట్ లోని శ్రీ నిలయం కాలనీలో నివాసం ఉంటూ ఫెస్ట్ కంట్రోల్ స్ప్రే చేస్తున్న ఇతను చెడు వ్యసనాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఈ నెల మూడున మీర్పేట్ లోని టిఎస్ఆర్ కాలనీలోని షాప్ లో ఉన్న ఉడుతల యాదమ్మ అనే మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కునే క్రమంలో సగం గొలుసుతో నిందితుడు తన బైక్ పై పారిపోవడం జరిగిందని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన క్రైమ్ సిబ్బంది నిందితుని పట్టుకొని అతని వద్ద నుండి 20 గ్రాముల బంగారు ఆభరణంతో పాటు ఫ్యాషన్ ప్లస్ బండిని స్వాధీనం చేసుకొని నిందితుని రిమాండ్ తరలించడం జరిగిందని మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు ప్రకటనలు తెలిపారు.

# ఆలోచన దారి తప్పదు అంచనా గురి తప్పదు

## డిల్లి కోట పై బిజెపి జండా ఎగురుతుందని తేల్చి చెప్పిన అపర చాణక్యుడి సర్వే



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** నీటిలో మత్స్యయంత్రం ప్రతిరూపాన్ని చూస్తూ గురి కొట్టి బాణం వదిలిన అర్జునుడిలా ఫోకస్ వీరికి ఉంటుంది. కళ్లకు గంతలు కట్టుకుని గదాయుద్ధం చేసిన భీముడి బలం వీరిలో ఉంటుంది. దుర్యోధనుడి ఎత్తుగడలను ముందే పసిగట్టిన శ్రీ కృష్ణుడి తెలివి తేటలు వీరిలో కనపడతాయి. భవిష్యత్ చెప్పేసిన వీరబ్రహ్మేంద్రస్వామి ముందు చూపు వీరిలో ఉంటుంది. చూపులతో చదివేస్తారు. మాటలను ఫిల్టర్ చేసేస్తారు. జనం బ్రెయిన్ లో ఏముందో స్కాన్ చేసేస్తారు. కోట్లాది ఓటర్లు, లక్షలాది రాజకీయ నేతలు, వందలాది పార్టీలు ఇవన్నీ ఒకే బుర్రలో పెట్టుకుని మరీ .. అపర చాణక్యుడిలా అంచనాలు వేసేవారు సెఫాలజిస్టులు. అలాంటి సెఫాలజిస్టుల్లో సక్సెస్ రేట్ ఉన్న రేరెస్ట్ పర్సనాలిటీ చాణక్య ముఖేష్.ఢిల్లీ ఫలితాలు వచ్చేశాయి. ఎగ్జిట్ పోల్స్ లో చెప్పినట్లు బిజెపియే విజయం సాధించింది. అయితే బిజెపికి భారీగా వస్తాయని ఎక్కువమంది చెప్పారు. కొందరు మాత్రమే టఫ్ ఫైట్ నడుస్తుందని. అయినా బిజెపి గెలుస్తుందని చెప్పారు. ఆ కొందరిలో ఒకరు చాణక్య స్ట్రాటజీస్. అవును వారు చెప్పింది చెప్పినట్లు జరిగింది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, బిజెపి మధ్య వార్ నువ్వా నేనా అన్నట్లే సాగింది. నెంబర్ చూస్తే బిజెపికి ఎక్కువ ఉన్నా. చాలా చోట్ల తక్కువ మార్జిన్స్ తోనే ఆప్ అభ్యర్థులు ఓడిపోయారు. కేజ్రీవాల్ సైతం 3 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. మొన్నీ మధ్యే జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా చాణక్య స్ట్రాటజీస్ బిజెపి కూటమియే గెలుస్తుందని చెప్పారు. హర్యానాలోనూ అలాగే చెప్పారు. అంతకు ముందు ఏపీలో, తెలంగాణలో. కర్నాటకలో.రాష్ట్రం ఏదైనా చాణక్య స్ట్రాటజీస్ చెప్పిందే జరిగింది. కర్నాటకలో బిజెపి ఓటమిని చాలామంది అంచనా వేయలేదు. కాని చాణక్య ముందే పసిగట్టింది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమిని కూడా చాలామంది ఎక్స్ పెక్ట్ చేయలేదు. కాంగ్రెస్ అధికారానికి వస్తుందని ఊహించనే లేదు. కాని చాణక్య చెప్పగలిగింది. ఏపీలో కూడా కూటమి విజయం తథ్యమని ముందే చెప్పింది.ఇలా అంచనాలు వేయాలంటే మామూలు విషయం కాదు. ప్రజల దగ్గర సేకరించినా. వారు మనసులో ఉన్నది చెబుతున్నారా. లేక అబద్ధం చెబుతున్నారా పసిగట్టడమంటే బ్రెయిన్ లో చాలా వర్క్ జరగాలి. అది అంత ఈజీ అయితే కాదు. అందులో జనం ఇప్పుడు స్మార్ట్ అయిపోయారు. కెమెరా ముందు ఒకలా. విడిగా ఒకలా చెబుతారు. చివరకు ఓటేసేటప్పుడు మరోలా చేస్తారు. దీంతో ఈ మధ్య సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ చేయడం చాలా కష్టమైపోయింది. పైగా చాలామంది మనసు విప్పరు. ఇంకా అనేకమంది నోరు కూడా విప్పరు. అయినా వారితో మాట్లాడే రెండు మూడు నిముషాల్లో అసలు విషయాన్ని స్మెల్ చేస్తారు సెఫాలజిస్టులు. అలాంటి ఫైన్ అండ్ స్మార్ట్ సెఫాలజిస్టుల్లో చాణక్య స్ట్రాటజీస్ ముఖేష్ ఒకరు. ఆయన తెలుగువాడు. పైగా తెలంగాణ వాసి. కాని నేడు ఇండియా మొత్తం చాణక్య పేరు మోగుతోంది. ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన రోజు మనం చూస్తే ప్రతి నేషనల్ చానెల్ లో ఫస్ట్ వేసింది చాణక్య స్ట్రాటజీస్ రిపోర్ట్.. వారి పేరు అన్ని టేబుల్స్ లో ముందు వరుసలో ఉంది. అయితే ఈ సక్సెస్ వెనక సీక్రెట్ గురించి అడిగితే చాణక్య ముఖేష్ మాత్రం ఓ నవ్వు నవ్వేసి "మాది టీమ్ వర్క్. ఢిల్లీలో మా వాళ్లు నెల నుంచి పని చేస్తున్నారు. మా అంచనాలు పోలింగ్ రోజో. లేదా పోలింగ్ కు ముందు వారం రోజుల ముందు పరిస్థితులు చూసి వేయం. మొదటి నుంచి ఢిల్లీ రాజకీయాలపై మా అబ్జర్వేషన్ ఉంటుంది. మేము ఎన్నికలప్పుడు సక్సెస్ కావాలంటే. ఐదేళ్లూ అబ్జర్వ్ చేయాల్సిందే. ఏ నిర్ణయానికి ప్రజలు ఎలా స్పందిస్తున్నారు. దేనికి వ్యతిరేకత వస్తుంది. దేనికి అనుకూలత వస్తుందనేది చూస్తూ ఉంటాం. అలాగే ఏ పార్టీ, ఏ నాయకుడు ఎలాంటి వ్యూహాలు పన్నుతున్నారనేది చూస్తాం. అది వారి స్పీచుల్లో. వారి మాటల్లో తెలుస్తూనే ఉంటుంది. మామూలు వాళ్లకు అది అర్ధం కాకపోవచ్చు. కాని మాకు అర్ధమవుతుంది. దానిని బట్టే ఆ నాయకుడు, ఆ పార్టీ నెక్స్ట్ స్టెప్ ఏం వేస్తుందో మేం అంచనా వేస్తాం. అలా కంప్లీట్ ఫాలో అయిన తర్వాత ఎన్నికలప్పుడు చేసే వర్క్ కలిస్తేనే. మేం కరెక్ట్ రిపోర్ట్ ఇవ్వగలం. ప్రతి చోట అలాగే చేస్తున్నాం. ఈ రోజు ఢిల్లీలో, అంతకు ముందు కర్నాటకలో చేశాం అంటే. ముందు నుంచి అక్కడి రాజకీయాలను ఫాలో అయ్యాం కాబట్టే అక్కడ సక్సెస్ అవగలిగాం."ఈ రోజుల్లో సోషల్ మీడియా, మీడియా మేనేజ్ మెంట్ ఎక్కువైపోయాయి. ప్రతి పార్టీ వీటి ద్వారా జనం మూడ్ ను మార్చేయాలని చూస్తున్నాం. కొన్నిసార్లు సక్సెస్ అవుతాయి. కొన్నిసార్లు ఫెయిల్ అవుతాయి. ఒకటి మాత్రం స్పష్టం. ప్రజలు ఎన్నికలకు ముందే డిసైడ్ అయిపోతారు. ఈ జిమ్మిక్కులన్నీ రెండు పార్టీల మధ్య గ్యాప్ చాలా తక్కువగా ఉండి, టైట్ ఫైట్ అయితేనే కొంచెం వర్కవుట్ అవుతాయి. లేదంటే అవకాశమే లేదని చాణక్య ముఖేష్ వివరించారు. ఇక్కడ దృష్టి కోణం కీలకమంటున్నారు ముఖేష్. ప్రతి నాయకుడు ఒక యాంగిల్ లో ఆలోచిస్తారు. అలాగే చాలామంది ఎంత పెద్దవారైనా కూడా వారి కోరికకు, అంచనాలకు అనుగుణంగా పరిస్థితులను అన్వయించుకోవాలని ప్రయత్నిస్తారు. దానికనుగుణంగా లాజిక్ తయారు చేసి చెబుతుంటారు. కాని వాస్తవాలు వేరుగా ఉంటాయి. అవి మేం చెప్పినా ఆ నాయకులు వినరు. ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఒకాయన అంతకు ముందు అసెంబ్లీ ఎన్నికల్లో మేం చెప్పింది ఫాలో అయ్యారు. విజయం సాధించారు. కాని అలా వినేవారు తక్కువ అంటూ ముఖేష్ తన అనుభవాన్ని చెప్పారు. ఒకవైపు రాజకీయ నాయకులు గేమ్ ఆడుతుంటారు. మరోవైపు ప్రజలు కూడా తెలివిగా మరో గేమ్ ఆడుతుంటారు. ఈ రెండు గేమ్స్ అర్ధం చేసుకుని. అసలు గేమ్ ఏంటి.. ఎవరు విన్నర్ అనేది తేల్చడమే సెఫాలజిస్టుల పని. అంతే కాదు. గేమ్ మార్చాలంటే గేమ్ ఛేంజర్ ఏంటనేది కూడా చెప్పగలిగేది సెఫాలజిస్టులే. మైండ్ రీడింగ్ అనేది ఎంత పవర్ ఫుల్ గా చేయగలిగితే సెఫాలజిస్టులు అంతగా సక్సెస్ అవుతారని ముఖేష్ అభిప్రాయపడ్డారు. భారతదేశంలో సక్సెస్ ఫుల్ సెఫాలజిస్టులు చాలా అరుదు. అలాంటి అరుదైన వారిలో ఒకరిగా మన తెలుగువాడు, తెలంగాణ వాసి చాణక్య ముఖేష్ ఒకరు అవడం మనకు గర్వకారణం. ఈ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగాలని. జనానికి మేలు జరిగేలా రాజకీయ పార్టీలను, నాయకులను ప్రభావితం చేసేలా వారి సర్వేలు ఉండాలని ఆశిద్దాం.





## అంగన్వాడి కేంద్రంలో స్వపరిపాలన దినోత్సవం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మాచనపెల్లి అంగన్వాడి 1,2 సెంటర్స్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సూపర్వైజర్ టీచర్ ఆయా అధికారుల పాత్రలను పోషించి అలరించారు. అనంతరం ప్రతిభ కలిగిన చిన్నారులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మంజుల తో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో 3నుండి 6 సంవత్సరాల పిల్లలకు వినూత్న కార్యక్రమాలు ఆటపాటలతో ప్లే కార్డ్స్ సహాయంతో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి,సంతోష్ సురేష్, బాబు,బాలాజీ, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ ఎల్లమ్మ ఆయాలు సోమమ్మ ఉప్పమ్మ పాల్గొన్నారు.

## అందరూ కలిసికట్టుగా ఉంటూ దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): అందరూ కలిసికట్టుగా ఉంటూ దేవాలయాల అభివృద్ధి చేసుకోవడం హర్షనీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మధుబాన్ కాలనీలో నూతన హనుమాన్ దేవాలయ అభివృద్ధి పనులను దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు గుడి నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సూచించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని పెద్దలు అందరూ కలిసి వచ్చి మంచి ప్రాంగణంలో దేవాలయాన్ని నిర్మించుకోవడం హర్షనీయమన్నారు. మంచి కార్యానికి పట్టుదలతో కషి చేస్తున్న దేవాలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, ఎల్.వి.రెడ్డి, టి.చిన్న, ఎన్.శంకర్‌రెడ్డి, గోవింద్‌రాజ్, విజయ్‌కుమార్, కిషోర్, వెంకటేష్, ఉత్తం, ఉదయ్, రాజావర్ధన్‌రెడ్డి, కిషోర్, శివాజీ, వల్లభ్, దినేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10 న ఇందిరాపార్క్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ వ్యతిరేకంగా ఈ నెల 10 న ఇందిరాపార్కు దగ్గర జరుగు ధర్నాను రైతులు కూలీలు అసంఘటిత రంగ కార్మికులు వృత్తి దారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కోరారు. నాంపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కాకులను కొట్టి గద్దల కు వేసే విధంగా 2025-26 బడ్జెట్ ఉందని ఈ బడ్జెట్ వలన పేదలకు ఒరిగింది ఏమీలేదని, మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు డీజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెంచి పేదల పైన ఆర్థిక భారాలు మోపారని, మూడోసారి ఎన్నికైన మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నాడని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని, రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని, , ఈ బడ్జెట్ ద్వారా ఉపాధి హామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమవుతుందని భవిష్యత్తులో రద్దు చేయబోయే ప్రమాదం కూడా ఉందని అన్నారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడం కూడా మర్చిపోయారని, ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్ర నో అర్థమవుతుంని, హైదరాబాదు నుండి విజయవాడ కు వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అనేక సంవత్సరాలు గా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్నా, ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి బి జె పి ఎంపీ ఏం చేస్తున్నారో..! ఆత్మ విమర్శ చేసుకోవాలి. మరి ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది... ? అని ప్రధాన మంత్రి ని, నిర్మల సీతారామన్ లని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకరిల్లే బడ్జెట్ లా ఉన్నదని విమర్శించారు. విద్యా, వైద్యాన్ని విస్మరించారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ మద్దతుతోనే నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారు. ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన, కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10 న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద జరుగు ధర్నాలు పెద్ద ఎత్తున రైతులు కూలీలు కార్మికులు యువతీ యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం మండల నాయకులు ఎడ్ల రాములు, రవి, దుర్గయ్య, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏండ్లు గడుస్తున్నా పేద ప్రజలకు మంచినీరు అందడం లేదు

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లో గత అనేక సంవత్సరాలుగా ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం జలమండలి అధికారులకు కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లో ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న మంచినీరు అందకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. రెండు రిజర్వాయర్లు శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్నా కానీ వాటిలో ఇప్పటి వరకు చుక్క మంచినీరు రాలేదన్నారు. పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి పలువినతిపత్రాలు ఇచ్చిన ఇదిగో వస్తున్నాయి, అదిగో వస్తున్నాయి అని కాలపయాపన చేస్తున్నారు తప్ప మంచినీరు ఇవ్వడంలో వాటర్ బోర్డు అధికారులు విఫలమైయ్యారన్నారు. వెంకటేశ్వర నగర్, విద్యానగర్ పేస్%-%2 శివసాయినగర్, డిఎంఆర్ విష్ణుపురి కాలనీ, వాల్మీకి నగర్ , దత్తాత్రయ నగర్, రంగారెడ్డినగర్, సుబ్రహ్మణ్య ఫేస్4, ఇందిరమ్మ కాలనీ పలు కాలనీలలో నీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేదలైనటువంటి వీకర్‌సెక్షన్ కాలనీ వాసులకు నెలకు 1500 చొప్పున నాలుగు ట్యాంకర్లు కొని నిత్యవసరాల కన్నా ఎక్కువ మంచినీటికి ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా వాటర్ బోర్డు ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి అతిత్వరలో మంచినీళ్లు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి తదితరులున్నారు.





# ఢిల్లీలో బీజేపీ గెలుపు... తెలంగాణ భవిష్యత్తుకి మలుపు

### బీజేపీ నాయకులు బొక్క బాల్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** ఢిల్లీలో బీజేపీ గెలుపు... తెలంగాణ భవిష్యత్తుకి మలుపు అని బీజేపీ రాష్ట్ర నాయకులు బొక్క బాల్‌రెడ్డి అన్నారు. 27 ఏళ్ల సుధీర్ఘ విరామం తరువాత ఢిల్లీలో బీజేపీ భారీ విజయం సాధించిన సందర్భంగా ఉప్పర్‌పల్లి చౌరస్తాలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ సూరజ్ నికలేగా కమల్ ఖిలేగా అన్న వాజ్‌పేయి మాటలు నిజం చేస్తూ కార్యకర్తలు, నాయకులు కృషితో ఢిల్లీలో భారీ విజయం సొంతం చేసుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఢిల్లీకి రెండు గ్రహణాలు అయిన కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విరగడ అయిపోయినట్టే అని, ఇక ఢిల్లీ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటారు అని చెప్పారు.దేశ రాజధాని నగరాన్ని అపరిశుభ్రంగా, కాలుష్య పట్టణం గా చేసిన ఘనత కాంగ్రెస్,ఆప్ లకి దక్కుతుంది అని, అందుకే ప్రజలు కాంగ్రెస్ కి కనీసం ఒక్క సీట్ కూడా ఇవ్వలేదు అని తెలిపారు. తాను ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీ అని అన్నాను అని, కానీ అసలు పార్టీ అనే పదమే లేకుండా ప్రజలు రాజకీయంగా కాంగ్రెస్ కి సమాధి కట్టేశారు అని బాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రచారానికి వెళ్లి తెలంగాణ లో తమ ప్రభుత్వం కోసం చెప్పారు అని, ఇప్పుడు ప్రజలు ఇచ్చిన 0 సీట్లతో అయినా తెలంగాణ లో తమ ప్రభుత్వం అనేది అసలు లేదని తెలుసుకుని తప్పుకుంటే గౌరవంగా ఉంటుంది అని విమర్శించారు. భవిష్యత్తులో బీజేపీ కార్యలర్తల కృషితో ప్రధానమంత్రి మోదీ ,అమిత్షా ఆశీస్సులతో తెలంగాణ లో కమలం వికసించడం తధ్యం అని బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో





సత్యనారాయణ ముదిరాజ్, విట్టల్, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ, సప్న, పవన్, మల్లేష్ చారి, ప్రకాష్, వెంకటేష్, పెంటారెడ్డి, హర్షిత, రాజ్పాల్, నర్సింగ్, బీజేపీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ క్లాసులకు దాత రాముయాదవ్ సహకారం

**గండిపేట్(క్రైం మిర్రర్):** సేవా కార్యక్రమాల్లో నవయువ యూత్ క్లబ్ చురుకుగా పని చేస్తుందని ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డిలు అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురానికి చెందిన భవాని కేబుల్ అండ్ ఇంటర్నెట్ యజమాని రాముయాదవ్ నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాస్ నిర్వహణకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు ఆయన సేవా భావాన్ని కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ప్రశంసించారు. నవయువ యూత్ క్లబ్ తరపున అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి, సహాయ కార్యదిర్శ కొంపల్లి జగదీష్, కిషోర్‌రెడ్డిలు రాముయాదవ్‌ను అభినందించారు. సమాజానికి ఇలాంటి సేవల ద్వారా మేలు కలిగించాలని ఆకాంక్షించారు. మానవ సేవే మాధవ సేవ నినాదంతో యువత ముందుకు వస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, మమత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారు

### రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మినారాయణ

### కోకాపేట్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** కేంద్రంలోని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మినారాయణ పేర్కొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతియాదవ్ ఆధ్వర్యంలో కోకాపేట గ్రామంలో బీజేపీ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్థానికులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లిపల్లి బుచ్చిరెడ్డి, కౌకుంట్ల ప్రభాకర్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గోవింద్‌గారి శివరాజ్, మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్‌రెడ్డి, పత్తి జగదీష్, ఓబీసీ యువ మోర్చా అధ్యక్షులు కావలి సురేందర్, చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా మద్దూరి అనిల్‌కుమార్, కటిక నర్సింగ్, కృష్ణగౌడ్, నరేష్, హనుమంతు, సాయి, కిరణ్, భాస్కర్, అరవింద్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీదే విజయం

### మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి



గండిపేట్(క్రైం మిర్రర్): దేశంలో ఏ ఎన్నికలు వచ్చిన అందులో బీజేపీ భారీ మెజార్టీతో విజయాలు సాధించడం ఖాయమని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుబి మోగించినందుకు మణికొండ మర్రిచెట్టు సర్కిల్‌లో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురయ్య, రాష్ట్ర నాయకులు సుధాకర్, నాయకులు సిద్ధప్ప, బీరప్ప, రాజశేఖర్, ఇంద్ర, అనిత, వందన, లక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, హంసరాజు, వినోద్, ప్రసాద్, కాశీ, పెంటారెడ్డి, సతీష్, శ్రీనివాస్, టీనా తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోకరి సురేష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్‌కు చెందిన కె.అమృతకు సీఎం సహాయ నిధి నుంచి 82 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆదేశాల మేరకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ధరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి చెక్కులు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.

## ఢిల్లీ మనదే గల్లి మనదే : కుండే వెంకటేష్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) 27:** సంవత్సరాల తర్వాత 48 అసెంబ్లీ సీట్లతో భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి చారిత్రాత్మకమైన విజయం సాధించిందని మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ మహేశ్వరం చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ ఇన్చార్జ్ కుండే వెంకటేష్ తెలిపారు. అవినీతిలో కురుకపోయి ఢిల్లీ 2025 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పకూలిన ఆప్ కేజ్రీవాల్ చీపురు పార్టీ, ఎప్పటిలాకనే చేతులెత్తేశిన చేయి గుర్తు పార్టీకి శూన్యం, ఊహించినట్టుగానే అవినీతిలో కూరుకపోయిన ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గత మూడు పర్యాయాలుగా అభివృద్ధికి దూరంగా ఉంటూ కనీసం రోడ్లు తాగునీళ్లకు సైతం ఢిల్లీ ప్రజలు అవస్థ పడుతుంటే మద్యపానమే ఆధాయంగా భావించి లిక్కర్ స్కాంలో జైలు పాలై ప్రజల సహనాన్ని పరీక్షించి ఈనాటి ఎన్నికల్లో దేశ రాజధాని ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ పార్టీకి ఓటు ద్వారా సరైన గుణపాఠం నేర్పారు ఈ యొక్క ఢిల్లీ ఎన్నికలు రానున్న అన్ని రాష్ట్రాల ఎన్నికలకు ఒక దిక్సూచిగా నిలవబోతుందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి సత్తా చాటుతుందని బిజెపి నాయకులు చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కుండే వెంకటేష్ తెలియజేశారు.

## కాటేదాన్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు



గండిపేట్(క్రైం మిర్రర్): ఢిల్లీలో 27 సంవత్సరాల తరువాత భారతీయ జనతా పార్టీ అధికార ఆమ్‌ఆద్మీ పార్టీని చిత్తుగా ఓడించి భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్ అధ్యక్షతన విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయం ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి హజరై కార్యకర్తలతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ పీఠాన్ని దక్కించుకున్న బీజేపీ పార్టీ అఖండ విజయం కోసం శ్రమించిన కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖయమన్నారు. ఈ కార్యక్రమంలో జోగి రవి, సంతుగౌడ్, బబ్లూ, టి.చిన్నా, శ్రీకాంత్‌రెడ్డి, పాండుయాదవ్, వి.లక్ష్మి, భూపతిరెడ్డి, శంకర్, గోవర్ధన్‌రెడ్డి, అంజమ్మ, జయంతి, పూజనందిని, షకీల్, రామరావు, శేఖర్, పి.నందు, చింటూ, మజార్, సురేష్, మొహమ్మద్ షకీల్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటా

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటిని పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచినీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఇప్పటికే రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్త్యెయ్యాయని త్వరలోనే ప్రతి ఇంటికి మంచినీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, కార్పొరేషన్ ప్రెసిడెంట్ పూలపల్లి కృష్ణ రెడ్డి, నార్సింగి మార్కెటింగ్ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్‌గౌడ్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు బహుకరణ




క్రైమ్ మిర్రర్,నాంపల్లి: నల్గొండ జిల్లా పోలీస్ శాఖ తరపున మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై మొగుళ్ల శోభన్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ మండల స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహించినారు. శనివారం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాంపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనంతుల నవీన్ కుమార్ కబడ్డీ పోటీలలో విజేతగా నాంపల్లి లోకల్ టీం ప్రథమ స్థానం గెలుచుకోగా రెండవ స్థానం గట్ల మల్లపల్లి, మూడవ స్థానం ఆదర్శ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ప్రథమ బహుమతి రూ.5000 ద్వితీయ రూ.2500, తృతీయ బహుమతి గా రూ.1500 తో పాటు గోల్డ్ మెడల్స్ ,షీల్డ్ విజేతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఎదుగు తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పోటీలలో పాల్గొన్న వివిధ గ్రామాల కబడ్డీ సమూహాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గోపమ్మ మరణం బాధాకరం : తిరుపతమ్మ

**కోదాడ ఫిబ్రవరి 7 క్రైమ్ మిర్రర్ :** : నడిగూడెం మండల నడిగూడెం గ్రామానికి చెందిన చలికంటి గోపమ్మ మృతి బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు గోపమ్మ కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా వృద్ధురాలి నివాస గృహానికి వెళ్లి పార్థివ దేహం పై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటామని తెలిపారు దగ్గరుండి అంత్యక్రియలలో దంపతులిద్దరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు మనవడు మనవరాలు బంధువులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి..

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఎదుట తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం.



**చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై రెడ్డి సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో శనివారం తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. స్థానిక మార్కెట్ యార్డు నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ... గ్రామంలో శాంతియుత వాతావరణంలో తరతరాల నుండి అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమని అన్నారు. గ్రామాలలో వరుసలతో పెట్టి పిలుచుకునే సంప్రదాయ రెడ్డి లకు ఉందన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రెడ్డిలు తెలంగాణ వాసులు కాదని అన్న మాటలపై రెడ్డి సంఘం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనేక సామాజిక ఉద్యమాలకు రెడ్డి లు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అన్ని వర్గాలతో కలిసి నాటి నిజాం పై పోరాడిన చరిత్ర రెడ్డి సామాజిక వర్గ నాయకులకు ఉందని అన్నారు. రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిగా ఆదర్శంగా ఉండాల్సిన తీన్మార్ మల్లన్న ప్రజా ప్రతినిధి వ్యవస్థకే మాయని మచ్చ తెచ్చిన వ్యక్తి అని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలతో గెలిచిన తీన్మార్ మల్లన్న తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్ రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, యానాల రాజశేఖర్ రెడ్డి, పిసాటి రవికాంత్ రెడ్డి, బోరెం వెంకట్ రెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి, ఒక్క విక్రం రెడ్డి, ఆర్జాల అంజిరెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్ రెడ్డి, సుర్కంటి భగవంతు రెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, సాయి రెడ్డి బుచ్చిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, నారెడ్డి రాజారెడ్డి, భీమిడి బాల్ రెడ్డి, కొంతం సీతారాం రెడ్డి, రమణారెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, ఎడ్ల నవీన్ రెడ్డి, చిమ్ముల కృష్ణారెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**ఎల్లంబావి స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు సుర్వి నరసింహ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్**





**చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారము స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎల్లంబావి గ్రామంలో స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు సుర్వి నరసింహ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. ఎల్లంబావి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మాజీ యువజన అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి అన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైతే కార్యకర్తలు పని చేశారో.. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచి అభ్యర్థులు గెలుపు కోసం అదే విధంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మోజి గూడెం గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలి

**గ్రామ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, ఊదరి నరసింహ**



**చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, ఊదరి నరసింహ హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొంతం పద్మ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు డాకోజీ సతీష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు సత్తయ్య, ఊదరి ఎల్లయ్య, ఊదరి పెంటయ్య, ఎంగిలి భీమిరెడ్డి, దాసరి కిష్టయ్య, ఐత రాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, ఊదరి శంకర్, చెన్నోజు విజయ చారి, వల్లబోతు బుచ్చయ్య, ఊదరి పోచయ్య, వల్లబోతు భాస్కర్, ఊదరి సోమయ్య, బట్టు ముత్యాలు, లింగాల వరదరాజు, దాసరి శేఖర్, ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్, ఐతరాజు శివ, ఊదరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం..రాజరాజేశ్వరి ఆలయ ప్రథమ వార్షికోత్సవం





చేవెళ్ల :బండ్లగూడ జాగీర్ గంధంగూడలోని లిబ్డమ్ గేటెడ్ కాలనిలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయం యొక్క ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం రమణియంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను ఉదయం నుంచే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతీదులుగా మంత్రి జూపల్లి,రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,బీజేపీ కంటెస్టెడ్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి,సాగర్ గౌడ్ లు ,కాలనీ వాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులయ్యారు.అనంతరం మాధవ రెడ్డి రామయ్య,డాక్టర్ విద్యాసాగర్,విక్రమ్,శివ రెడ్డి,కృష్ణ మోహన్ లు మాట్లాడుతూ..రాజరాజేశ్వరి స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కాంక్షించారు.ఈ వేడుకలో కాలనీ వాసులు,స్వామివారి భక్తులున్నారు.



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం పట్ల బిజెపి శ్రేణులు హర్షం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఢిల్లీలో బాజాప ఘనవిజయం పట్ల మండల కేంద్రంలో భాజాప శ్రేణులు బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ భాజపా కన్వీనర్ కాప రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణలో రేపు ఏ ఎన్నిక వచ్చిన తెలంగాణలో బిజెపి విజయం ఖాయం అని తెలిపారు. దేశ ప్రజలు నరేంద్ర మోడీ వైపే ఉన్నారు అనడానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒక నిదర్శనం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఎక్కువ గ్రామపంచాయతీ కైవసం చేసుకుంటామని పూర్తి విశ్వాసం ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మద్ది సంజీవరెడ్డి మారగాని ముత్తయ్య జక్కుల ఉప్పలయ్య ముత్యం వీరబాబు తిమ్మారెడ్డి రాజీవ్ రెడ్డి జిల్లా శ్రీనివాస్ ముగుళ్ల ఉప్పలయ్య దేవి రెడ్డి వెంకట్ రెడ్డి సావాది మల్లారెడ్డి మహేష్ బూడిది మురళి సూరారపు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ తండాలో శుక్రవారం అర్ధరాత్రి దొంగల బిబత్సం




**పిట్లం క్రైమ్ మిర్రర్ :** పిట్లం మండలం సిద్ధాపూర్ తాండలో శుక్రవారం రాత్రి చోరి జరిగింది.పిట్లం ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం....శుక్రవారం తేదీ 07.02.25 నాడు రాత్రి ఒకటిన్నర గంటల సమయంలో సిద్దాపూర్ తాండకు చెందిన కేతావత్ కవిత తన భర్త అయిన గోపాల్ మరియు కూతురు అయిన క్రాంతికతో కలిసి ఇంటి ముందర బయట పడుకుని ఉండగా ఎవరో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి ఆమెను బెదిరించి,ఆమె చెవులకు ఉన్న రెండు మాసాల బంగారు కమ్మలను తీసుకొని పారిపోయారని అని బాధితురాలు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

## హెల్మెట్, రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్..

**రామగుండం పోలీస్ కమీషనరేట్**

**ఇకనుండి రాంగ్ రూట్ లో వెళ్తే శిక్ష తప్పదు, రాంగ్రూట్ వెళ్తున్న 74 మంది వాహనాదారులకు జరిమానా**




**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 8 న్యూస్:** పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు గాయల పాలు అవుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిలో భాగంగా పెద్దపల్లి లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో రాంగ్ రూట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్ లో వెళ్తున్న 74 మంది వాహనదారుల కు జరిమానాలు విధించడం జరిగింది. అనంతరం వారికి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు.దగ్గరే కదా.. రాంగ్ రూట్ లో వెళ్దాం, ఏమీ కాదులే అని అనుకుంటున్నారా? అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్ లో ప్రయాణం చేయడం చాలా మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు సీఐ గారు అన్నారు. గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించినాము మరియు పట్టణం లో ని జంక్షన్ లలో రాంగ్ రూట్ లో వెళ్లరాదని ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసిన ప్రజలలో మార్పు రావటం లేదని, రేపటి నుండి ఎవరినైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే బారీగా జరిమానాలు విధించడం తో పాటుగా వాహనాలు సిజ్ చేయడం జరుగుతుంది, రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గం లో వెళ్లే వారికి ప్రమాదం ఉంది కావున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పై యువత దృష్టి..!

**గ్రామాల్లో ప్రశ్నించే గొంతుగా మారుతున్న యువత**

**యువకులు నా గాయకులుగా.. ప్రజాప్రతినిధులుగా మారేనా..?**

**స్థానిక పోరులో యువత సత్తా చాటేనా..?**

**అవకాశం రాకుంటే రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగే యోచనలో యువకులు..**

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.ప్రతినిధి మంతిని రఘుఫిబ్రవరి 8: న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల పై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామాల్లో సమస్యల పై ప్రశ్నించే గొంతుకాలుగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా.. ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కమాన్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలనే కూత్హులంతో ఉన్నారు. ఆయా రాజకీయ పార్టీల నుండి "పార్టీ" అభ్యర్తిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు. నోటిఫికేషన్ వెలువడినంకా.. తాము నమ్ముకున్న పార్టీల నుండి ఆశించిన విధంగా తమకు గుర్తింపు లభిస్తుందా.. లేదా అన్నది ప్రశ్నర్థకంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, అందులో మాజీ ప్రజా ప్రతినిధులు కూడ అధికంగా ఉండటం.. యువకులకు సీనియర్ నేతల నుండి పోటీ ఉండడంతో.. వారి ఆశలకు ప్రతిభందకంగా మారే అవకాశాలు లేక పోలేదు. వివిధ రాజకీయ పార్టీల పెద్దలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్లకు పెద్దపెట వేస్తారా ..? లేక యువతకు ప్రాధాన్యత కల్పిస్తారా..? అన్నది తేలాలంటే స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై.. పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా వెలువడితే కానీ తెలియని పరిస్థితి నెలకుంది. ఇది ఇలా ఉండగా.. కొంత మంది యువకులు తమకు అవకాశం ఇవ్వని యెడల రెబల్ అభ్యర్థులుగా బరిలో ఉండే అవకాశాలు లేక పోలేదు. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకుంటే.. ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే పరిస్థితి నెలకుంటుంది. అద్భుతమే జరిగితే యువ రెబల్స్ కూడ గెలిచిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. యువకులు పరిషత్ ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్. పీ. టీ. సీ లకే కాకుండా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు యువత పోటీ చేసేందుకు సమయాత్తమవుతున్నారు. ఈ సారి జరగబోయే.. పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీ. ఆర్. ఎస్, బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువత కు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది.. అనేది ఆసక్తిగా మారింది.

# హైడ్రా అధికారులకు కేఎల్ఆర్ అభినందనలు

**తుక్కుగూడ సూరారం చెరువులో ఆక్రమణలు తొలగింపు.**

**చెరువు కబ్జాపై హైడ్రా, ఇరిగేషన్, పోలీసులకు గతంలో కిచ్చెన్న ఫిర్యాదు.**








**మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్:** తుక్కుగూడ సమీపంలో సూరారం చెరువును కబ్జా చేసిన వారిపై హైడ్రా కొరడా ఝుళిపించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ... గతంలో తానే స్వయంగా పోలీస్, ఇరిగేషన్, హైడ్రాకు కంప్లైట్ ఇచ్చినట్లు కేఎల్ఆర్ తెలిపారు. (Fir No: 326/2024, Sec: 447/427 and 3pdppa)%సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని కిచ్చెన్న ఖండించారు. చెరువులు, కుంటలు కబ్జా చేసి గోడలు కట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని, హైడ్రా అధికారులను లక్ష్మారెడ్డి గతంలో కోరిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఫిర్యాదు చేసినా... పట్టించుకోలేదని బీఆర్ఎస్ పై మండిపడ్డారు కేఎల్ఆర్. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రా ఏర్పాటు చేశాక... చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయాలంటే ఆక్రమణదారులు బయపడుతున్నారని కిచ్చెన్నగారు చెప్పారు. భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు, పీడీయాక్ట్ పెట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతానని లక్ష్మారెడ్డి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడైనా... ఆక్రమణలు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కేఎల్ఆర్ కోరారు.

## పద్మశ్రీ మందకృష్ణకు సన్మానం



**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** పద్మశ్రీ అవార్డు గ్రహిత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు ఆయన నివాసంలో మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం),బీజేపీ యువ నాయకుడు శ్రీధర్ ఘనంగా సన్మానించారు. పేద,సామాన్య,ప్రజలందరికి పలు రకాలుగా సేవలు అందిస్తూన్నారని ఆయనను కొనియాడారు. ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వటం పట్ల కేంద్రానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

**ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు ,.... వివిధ పాత్రలలో విద్యార్థినీ విద్యార్థులు.**

చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తికి జీవం పోశారు. ఆకస్మిక తనిఖీగా సీఎం పాత్రలో ఎన్ కార్తికేయ, ఎమ్మెల్యే గా కె పవన్ కళ్యాణ్, కలెక్టర్ గా ఐ గౌతమ్, డీఈవో గా ఉ అర్జున్, ఎంఈవో గా ఆర్ కృష్ణ, హెచ్ ఎం గా పి నిహారిక, ఎండివో గా బి హర్షవర్ధన్, ఎమ్మార్వో గా ఏ విధాత్రి, చైర్మన్ గా వి హిమబిందు లు ముఖ్యమంత్రి కి స్వాగతం పలుకుతూ గ్రామంలోని పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య, ఉపాధ్యాయులు పి సుజాత, కె నగేష్, ఉ నిర్మల, కె రజిని, జి వనిత, మెర్సీ, ఏ ఏ పి సి చైర్మన్ పి మాలతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## ఢిల్లీ విజయం..ఆ పార్టీలకు చెంపపెట్టు

రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ ఢిల్లీ సిన్ రిపీట్ అవుతోంది..!
-బీజేపీ మండలాధ్యక్షుడు మాధపురం శ్రీకాంత్

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్): ఢిల్లీలో భాజపా భారీ విజయం ఆప్ అధినేతకు,కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులాంటిదని మొయినాబాద్ బీజేపీ మండలాధ్యక్షుడు మాధాపురం శ్రీకాంత్ వాఖ్యానించారు. ఈ మేరకు మొయినాబాద్ మండల కేంద్రంలో ఢిల్లీ విజయ సంబరాలను భాజపా ఘనంగా చేసుకుంది. ప్రధానమంత్రి మోదీ పాలనను చూసి ఢిల్లీ ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారని,ఇతర పార్టీల మాయమాటలను ఢిల్లీ ఓటర్లు నమ్మకుండా అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ ఢిల్లీ సిన్ రిపీట్ అవుతోందని హెచ్చరించారు. ఈ సంబురాలలో ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు చాటుకున్నారు. ఈ సంబురాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్,చేవెళ్ల ఓబీసీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్,విరారెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మాధవరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షుడు లక్ష్మిపతి యాదవ్,కిషన్,చిట్టీ,కుమ్మరి మహేందర్,శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా సెల్ కన్వీనర్ ప్రశాంత్ గౌడ్,మధుసూదన్ గౌడ్,బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అన్న మెమోరియల్ స్కూల్ లో అవార్డుల ప్రధానోత్సవం




చౌటుప్పల్ ఫిబ్రవరి 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ 18 వార్డులో ఉన్నటువంటి అన్న మెమోరియల్ స్కూల్ లో శనివారం అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఇన్సిట్యూషన్ చైర్మన్ జి చిన్నప రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలు గా మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, పి టి ఏ మెంబర్ బాతరాజు సత్యం, ఎంఈఓ గురువా రావు పాల్గొన్నారు. వారిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించడం ద్వారా వారిలో మరింత అభివృద్ధి చెందేందుకు ఇది వారిలో మరింత ప్రేరణ కలిగించనుంది అని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువా రావు, మాజీ వార్డ్ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, ఇన్సిట్యూషన్ చైర్మన్ జి చిన్నప రెడ్డి, టీచర్స్ సునీత, రాణి, ఆవుల యేసుదాసు, శ్రీశైలం, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సాయి సుబ్బారావు జన్మదిన వేడుకలు

నిజాంపేట్, క్రైమ్ మిర్రర్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ నాయకుడు సాయి సుబ్బారావు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక నాయకుడు బొట్ల తిరుపతి, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పద్మ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు సాయి సుబ్బారావు ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ నాయకులు దార్కోల్ శ్రీనివాసరావు, తుమ్మేటి శరత్ రెడ్డి, సందీప్, వేముల శ్రీనివాస్, శ్రీ సాయి గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, త్రిమూర్తులు, గొట్టేముక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీలో హైడ్రా పంజా

**సూరం చెరువులో అక్రమాలను తొలగించిన హైడ్రా అధికారులు**





**మహేశ్వరం ప్రతి నిది (క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం మండలం తుక్కుగూడ మునిసిపాలిటీ లోని సూరం చెరువులో ఓ రియలేస్టేట్ వ్యాపార సంస్థ సూరం చెరువులో భారీ వెంచర్ వేశారని...?ఆ వెంచర్లో కబ్జాకు గురైన సూరం చెరువుకు సంబంధించిన భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను శనివారం ఉదయం నుండి హైడ్రా అధికారులు కూల్చివేత కార్యక్రమం కొనసాగిస్తున్నారు జేసీబీలా సాయంతో చెరువు ఇరువైపులా అక్రమ నిర్మాణం చేపట్టిన బౌండరీ షెడ్లను పూర్తిగా తొలగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, పహాడి షరీఫ్ పోలీసులు స్థానికులు పాల్గొన్నారు.

## అన్నా..మా కూతురు పెళ్లికి రండి

**మందకృష్ణ మాదిగకు రాంచందర్ ఆహ్వానం**

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్): తమ కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరు కావాలని మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్ (రత్నం) పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు వివాహ ఆహ్వాన శుభలేఖను అందజేశారు. శుక్రవారం మందకృష్ణ మాదిగ నివాసంలో కలిసి.. ఈ నెల 14న హిమాయత్ నగర్ లోని జేపీఎల్ కన్వెన్షన్ లో జరిగే వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీధర్,కార్తీక్,శేఖర్,కనకమామిడి సన్నీ ఉన్నారు.



## త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

### కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి- అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30-40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది.



## ఆర్థికమంత్రి నిర్మలతో ఆర్‌బిఐ గవర్నర్ భేటీ

### రూపాయి విలువను నిర్ణయించేది మార్కెట్ శక్తులే

### ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. దేశీయ కరెన్సీ రూపాయి విలువ క్షీణించడంపై సంజయ్ మల్హోత్రా స్పందించారు. రూపాయి విలువ రోజువారీ మార్పులపై ఆర్‌బీఐ పెద్దగా ఆందళన చెందబోదని తెలిపారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే ఆర్‌బీఐ దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి మారకం విలువ 87.50గా ఉంది. ఆర్‌బీఐ తాజాగా 25 బేసిస్ పాయింట్ల మేర రెపోరేటును సవరించిన నేపథ్యంలో 9 పైసలు మేర బలపడింది. ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధుల నుంచి రూపాయి పతనంపై ప్రశ్న ఎదురవ్వగా.. ఆర్‌బీఐ గవర్నర్ స్పందించారు. ‘రూపాయి విషయంలో ఆర్‌బీఐ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ మేం చూడబోం. ఎప్పుడైన భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే జోక్యం చేసుకుంటాం. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోం‘ అని గవర్నర్ పేర్కొన్నారు. రూపాయి విలువ 5 శాతం క్షీణిస్తే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడుతుందని మల్హోత్రా చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి, వృద్ధి ద్రవ్యోల్బణ అంచనాలను రూపొందించినప్పుడు ప్రస్తుత డాలరు- రూపాయి విలువను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి వల్లే రూపాయి విలువ క్షీణిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు ఇందుకు కారణమవుతున్నాయని చెప్పారు. త్వరలోనే దీనికో పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇది దేశీయంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడానికి దోహదపడుతుందన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చాలా అస్త్రాలు తమ వద్ద ఉన్నాయని, అవసరం అయినప్పుడు వినియోగిస్తామన్నారు.

## భీష్మ ఏకాదశితో ఆలయాల్లో విష్ణు సహస్రనామ పారాయణం

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** భీష్మ ఏకాదశి పర్వదినాన పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రపారాయణాలు చేపట్టారు. ఉదయం నుంచే వైష్ణవాలయాల్లో రద్దీ కనిపించింది. ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తణుకులో కొలువైన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ కేశవ స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి పురాణ కాలం నాటి చరిత్ర ఉంది. త్రిలోక సంచారి అయిన నారదుడు భూలోకంలో సంచారం చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు స్వామివారిని ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. ఇంతటి విశిష్టత కలిగిన స్వామి వారిని భీష్మ ఏకాదశి పర్వదినాన దర్శించుకుంటే సర్వ శుభాలు జరుగుతాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం పాలకవర్గం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, హైదరాబాద్ వెంటకేశ్వర స్వామి ఆలయాల్లో రద్దీ కనిపించింది.

## అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

### ఎపి అవినాశ్ రెడ్డి ఘాటు విమర్శలు

**వైఎస్ఆర్ కడప,(క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ‘ రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రో÷-లదెక్కుతాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే.

# శీష్‌మహహాల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

### ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు

### అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్

### అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** 2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజీవ్రాల్. అన్నా హజరే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజీవ్రాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజీవ్రాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజీవ్రాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజీవ్రాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజీవ్రాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది. విపక్షాలు ఇదే అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేశాయి. దిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ అంశాన్ని గుర్తించారు.

## ఢిల్లీ ఫలితాలు అవినీతి నేతలకు కనువిప్ప

### ప్రచారంలో పాల్గొన్న చంద్రబాబుకు సత్యకుమార్ అభినందనలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో కమలం వికసించింది.. బీజేపీ తిరుగులేని విజయాన్ని అందుకోవడంతో ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించినవారికి, ప్రచారంలో పాల్గొన్నవారికి ఆ పార్టీ నేతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు .. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజలకు ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు.. ఎన్నికల్లో ప్రచారం చేసి ఈ విజయంలో ముఖ్య పాత్ర పోషించిన ఏపీ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్‌తో సహా ఆప్ పార్టీ ముఖ్యనాయకుల్ని ఓడించి ప్రజాధనాన్ని దోచుకునే వారిని క్షమించబోమని ఢిల్లీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.. అభివృద్ధి, సంక్షేమానికి అందలం ఎక్కించి, అవినీతి, అబద్దాలకు ఢిల్లీ ప్రజలు గుణపాఠం నేర్పారన్నారు.. ఇక, కాంగ్రెస్ సమాధిపై ఢిల్లీ ప్రజలు మరో రాయిని పేర్చారు అంటూ ఎద్దేవా చేశారు సత్యకుమార్.. బీజేపీకి పట్టం కట్టి దేశ రాజధానిని ఒక వికసిత్ ఢిల్లీగా తీర్చి దిద్దడానికి బాటలు వేసుకున్నారు

## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

### ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

### విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు.



దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు.

అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్ధత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.